# బీఆర్ఎస్‌తోనే గంగపుత్రులకు గుర్తింపు

- జీవన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



నమూనా ఈవీఎంపై కారు గుర్తును చూపుతున్న ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

ఆర్మూర్‌టౌన్, నవంబర్23: తెలంగాణలో గంగ పుత్రులకు కేసీఆర్ ప్రభుత్వంతోనే గుర్తింపు లభించిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని గూండ్ల చెరువు వద్ద గురువారం నిర్వహించిన గంగపుత్రుల ఆత్మీయ సమ్మేళ నంలో ఎమ్మెల్సీ కవిత పాల్గొని మాట్లాడారు. మిషన్ కాకతీయ ద్వారా లాభ పడింది గంగపు త్రులేనని అన్నారు. ఎక్కడ చూసినా చెరువులు నిండు కుండల్లా ఉన్నాయన్నారు. దీంతో చేపల పెంపకం పెరిగి గంగపుత్రులకు ఉపాధి పెరిగింద న్నారు. గంగపుత్రులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏటా ఉచితంగా చేప పిల్లలు పంపిణీ చేయడంతోపాటు అదనంగా వారికి ద్విచక్ర వాహ నాలను అందజేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో ఉన్న గంగపుత్రులు దేశానికి ఆదర్శంగా నిలుస్తు న్నారన్నారు. ఈ ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కు తుందన్నారు. ఈ ఎన్నికల్లో ఈవీఎంలో ఒకటో నంబరు స్థానంలో ఉన్న కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా జీవన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి మాట్లా డుతూ గంగపుత్రుల సంక్షేమం కోసం పాటుపడు తున్న కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయ డానికి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని పిలుపుని చ్చారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, గంగపుత్ర సంఘం సభ్యులు బట్టు నరేందర్, కొక్కుల హన్మాండ్లు, నాయకులు తది తరులు పాల్గొన్నారు.

## మరోసారి దీవించండి..

కారు గుర్తుకు ఓటువేసి తనను మరోసారి దీవించాలని ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి కోరారు. పట్టణం లోని 3,18,19వ వార్డులో గురువారం రాత్రి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో చేపట్టిన అభివృద్ధిని చూసి తనకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సి లర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గులాబీ గూటికి జోరుగా వలసలు



ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ఫతేపూర్ మహిళలు

ఆర్మూర్, నవంబర్23: ఆర్మూర్ నియోజకవ ర్గంలోని వివిధ పార్టీలు, ప్రజా, కుల సంఘాల నుంచి భారీ చేరికల పరంపర కొనసాగుతోంది. కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కుల సంఘాల సభ్యులు, యువకులు పెద్ద ఎత్తున గులాబీ గూటికి చేరుతూ బీఆర్ఎస్ ఆర్మూర్ నియోజకవర్గ అభ్యర్థి ఆశన్నగారి జీవన్‌రెడ్డికి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారు. ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలోని జీవన్‌రెడ్డి నివాసంలో గురువారం కాంగ్రెస్, బీజేపీ నేతలు కార్యకర్తలతో పాటు మాక్లూర్ మండలం నుంచి ఇటీవల నిజా మాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనమైన మానిక్‌బండార్‌కు చెందిన ఎస్సీ మాల సంఘం సభ్యులు, మాదిగ సంఘ సభ్యులు, క్షత్రియ సమాజ్ ప్రతినిధులు, పద్మశాలీ సంఘ సభ్యులు, ఆర్మూర్ మండలం ఫతేపూర్ గ్రామానికి చెందిన రజక సంఘం సభ్యులు, విశ్వబ్రాహ్మణ కుల సంఘం సభ్యులు, నాయకపోడ్ సంఘ సభ్యులు, మిత్ర సంఘ సభ్యులు, గౌడ, వడ్డెర సామాజిక వర్గాలకు చెందిన ముఖ్య నాయకులు, గ్రామానికి చెందిన యువకులు పెద్ద ఎత్తున్న జీవన్‌రెడ్డి సమ క్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి జీవన్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షి తులమై బీఆర్ఎస్‌లో చేరినట్లు వారు ప్రకటిం చారు. జీవన్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించడమే తమ కర్తవ్యమని తెలిపారు. పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందని జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు.

## పార్టీలో యువకుల చేరిక

ఆర్మూర్‌టౌన్, నవంబర్ 23: ఆర్మూర్ పట్ట ణంలో బుధవారం రాత్రి 11, 12, 30, 31వా ర్డులకు చెందిన యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ప్రజాఆశీర్వాద యాత్రలో భాగంగా ప్రచారం నిర్వహించగా ఆయన సమ క్షంలో యువకులు పార్టీలో చేరారు.

# అండగా నిలవండి.. మరింత అభివృద్ధి చేస్తా



ఆలూర్‌లో కుమ్మరి సంఘ ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆశన్నగారి జీవన్‌రెడ్డి**

ఆర్మూర్, నవంబర్23: ఆర్మూర్ నియోజకవ ర్గాన్ని పదేళ్లలో అభివృద్ధి చేసి చూపించానని, ఆర్మూర్ మరింత అభివృద్ధి చెందాలంటే మరో సారి అండగా నిలవాలని ఎమ్మెల్యే అభ్యర్థి ఆశన్న గారి జీవన్‌రెడ్డి కోరారు. ఆలూర్ మండల కేంద్రంలో నియోజకవర్గంలోని కుమ్మరి(శాలివా హన) కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీవన్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఇప్పటి వరకు ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. బ్యాలెట్‌పై ఒకటో నంబర్‌లో ఉన్న కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆలూర్ సర్పంచ్ కళ్లెం మోహన్‌రెడ్డి, కుమ్మరి సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

**ఫతేపూర్‌లో జీవన్‌రెడ్డి ఇంటింటా ప్రచారం**

ఆర్మూర్ మండలం ఫతేపూర్ గ్రామంలో బీఆ ర్ఎస్ ఆర్మూర్ నియోజకవర్గ అభ్యర్థి ఆశన్నగారి జీవన్‌రెడ్డి గురువారం ఇంటింటా ప్రచారం నిర్వ హించారు. జీవన్‌రెడ్డికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఘన స్వాగతం పలికారు. జీవన్‌రెడ్డి గ్రామంలోని వివిధ కుల సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఇంటిం టికీ తిరుగుతూ పదేళ్లలో తాను చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలియజేస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# జీవన్‌రెడ్డి గెలవాలని కోరుతూ పాదయాత్ర



ఆలూర్ నుంచి పాదయాత్రగా వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆర్మూర్, నవంబర్23: జీవన్‌రెడ్డి ఆర్మూర్ ఎమ్మె ల్యేగా గెలవాలని కోరుతూ ఆలూర్ సర్పంచ్ కళ్లెం మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం బీఆర్ఎస్ నాయ కులు ఆలూర్ భీమన్న గుడి నుంచి ఆర్మూర్ నవనాథ సిద్ధు లగుట్ట వరకు పాదయాత్ర నిర్వహించారు. ఆర్మూర్ మండల యూత్ ఉపా ధ్యక్షుడు అగ్గుక్రాంతి, యువ నాయకులు మగ్గిడి సూర్యరెడ్డి, సుంకెట మందీప్, మామిడి రాజా రెడ్డి, ములకిడి చింటూ, నడ్కుడ మోహన్‌రెడ్డి, సంతోష్, తొర్లికొండ మల్లయ్య, ఐచర్ మల్లయ్య పాల్గొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया
भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
(భారత ప్రభుత్వ రంగసంస్థ)
కమ్మర్‌పల్లి శాఖ
నిజామాబాద్, తెలంగాణ-503308
టెలిఫోన్ నం. 08463272263

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
{సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(1)}

దిగువ సంతకందారు **గతంలో ఆంధ్రా బ్యాంక్ ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి అరవై రోజుల్లోగా నోటీసులో తెలిపిన బకాయి మొత్తం 05-06-2023 నాటికి **రూ. 6,52,411.91 (ఆరు లక్షల యాభై రెండు వేల నాలుగు వందల పదకొండు రూపాయల తొంభై ఒక్క పైసలు మాత్రమే)** లను తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత: **శ్రీ మహమ్మద్ అమీర్, ప్రాతినిధ్యం వహించు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ మహమ్మద్ అమీర్**ను కోరుతూ **05-06-2023** తేదీగల డిమాండ్ నోటీసు జారీచేశారు.
రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాల్ని వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు 22 **నవంబర్,2023న** లాంఛనప్రాయ స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏవేని లావాదేవీలు 31-10-2023 నాటికి **రూ. 6,78,320.91/- (ఆరు లక్షల డెబ్బై ఎనిమిదివేల మూడు వందల ఇరవై రూపాయల తొంభై ఒక్క పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ కలిపి సదరు మొత్తం కొరకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** చార్జ్‌కి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో గల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

**స్థిరాస్తి వివరణ**

నిజామాబాద్ జిల్లా, కమ్మర్‌పల్లి మండలం, ఉప్లూర్ గ్రామం వద్దగల RCC రూఫ్ మరియు C.T. రూఫ్ G.P. ఇల్లు నం. 3-44 ఆస్తి యావత్తూ. మొత్తం విస్తీర్ణం ఏరియా 124.55 చ.గజాలు లేదా 101.14 చ.మీటర్లు, బిల్టప్ ఏరియా: RCC రూఫ్ 396 చ.అడుగులు మరియు C.T. రూఫ్ 315 చ.అడుగులు. **సరిహద్దులు:** తూర్పు: G.P. రోడ్, పడమర: మహమ్మద్ షార్జహాన్ ఇల్లు, ఉత్తరం: మహమ్మద్ ఇల్లు, దక్షిణం: సందు

**తేది: 22-11-2023,**
**ప్రదేశం: కమ్మర్‌పల్లి**
**సం/-అధీకృత అధికారి,**
**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.**

# జోరుగా బీఆర్ఎస్ ప్రచారం



నందిపేట్‌లో ఈవీఎం నమూనాను చూపుతున్న నాయకులు

నందిపేట్/మాక్లూర్/ఆర్మూ ర్‌టౌన్, నవంబర్ 23: నంది పేట్ మండలంలోని రాజారాం నగర్, హనుమాన్ గల్లీ తదితర కాలనీల్లో గురువారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్ అభ్యర్థి జీవన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మాక్లూర్ మండలంలోని మాదాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిని మూడోసారి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శశికుమార్, పార్టీ నాయకులు దుబాయ్ శ్రీనివాస్, ప్రకాశ్, పార్టీ మహిళా నాయకులు రాజ్యలక్ష్మి, లావణ్య పాల్గొన్నారు. ఆర్మూర్ పట్టణంలో మున్సిపల్ కౌన్సిలర్ సంగీతా ఖాందేశ్ ఆధ్వర్యంలో పట్ట ణంలోని 2వ వార్డులోని వడ్డెర కాలనీ, నకాశ్‌కాలనీల్లో బీఆర్ఎస్ నాయకులు గురువారం ఇంటిం టికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సత్యం, మక్కల సాయినాథ్, బండారి నరేశ్, రమేశ్, వెంకటేశ్, భూమేశ్, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకుంటున్న వృద్ధులు

ఆర్మూర్‌టౌన్, నవంబర్23: రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటింగ్ ఫ్రం హోమ్‌ను అధికారులు గురువారం ప్రారం భించారు. 80 ఏండ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగులు ఇంటి నుంచే ఓటు వేసేందుకు ఇటీవల దరఖాస్తు చేసుకున్నారు. దీంతో అధికారులు వృద్ధులు, దివ్యాంగుల ఇంటికి పోలీసుల బందోబస్తు మధ్య పోలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తహసీల్దార్ శ్రీకాంత్ పరిశీలించారు. ఆర్మూర్ నియోజకవర్గంలో 489 మంది దివ్యాంగులు, వృద్ధులు ఇంటి నుంచి ఓటు వేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా ఆలయ వార్షికోత్సవం

ఆర్మూర్, నవంబర్23: ఆలూర్ మండల కేంద్రంలోని పెద్దమ్మ తల్లి ఆలయ ఐదో వార్షికోత్సవం సందర్భంగా గురువారం ఆల యంలో హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. గ్రామంలో రాత్రి సమయంలో బోనాల ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో తెనుగు సంఘం పెద్ద మనుషులు మహేశ్, అరుణ్, కాచర్ల శ్రీను, కాచర్ల గంగాధర్, కాచర్ల భూమన్న, కాచర్ల ఎల్లయ్య, రంజిత్, శ్రీకాంత్, రాకేశ్, చరణ్, బన్నీ రమణకాంత్ తదితరులు పాల్గొన్నారు.